క్లుప్తంగా

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ వీరభద్రం

చింతకాని: మండలంలోని గాంధీనగర్‌కాలనీ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి పందిళ్లపల్లి ఎంపీటీసీ సభ్యుడు ఓర్సు వీరభద్రం శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు వంగూరి రమేష్, కూరపాటి రమేష్, పెనుగొండ వెంకన్న, బత్తుల రాంబాబు, సుందర్, రాములు, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు ఎంపీఓగా సురేష్‌బాబు

కల్లూరురూరల్: కల్లూరు మండల పరిషత్ ఎంపీఓగా ఏనుగు సురేష్‌బాబు నియమితులైనారు. గతంలో కల్లూరు ఎంపీఓగా పని చేసిన వీరస్వామి బదిలీ కావడంతో ఈ పోస్టు ఖాళీగా ఉన్నది. నిర్మల్‌జిల్లా నిర్మల్ మండల పరిషత్ ఎంపీఓగా పని చేస్తున్న ఏనుగు సురేష్‌బాబను సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా కల్లూరు ఎంపీఓగా నియమించారు. ఈ మేరకు ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ



పాఠశాలకు కంప్యూటర్ అందజేస్తున్న దృశ్యం

మధిర: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధిర హవా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కొలగాని శ్రీనివాసరావు కుమార్తె అల్లుడు ప్రవీణ-భరత్ కుమార్‌ల సౌజన్యంతో పాఠశాల అభివృద్ధికి రూ.40వేల విలువైన కంప్యూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారిని మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.విజయశ్రీ మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేయడంతో పాటు అవసరమైన కంప్యూటర్ అందించటం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. అభినందనలు తెలిపిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు వాటర్‌బాటిళ్ల వితరణ



వాటర్ బాటిళ్లు అందజేస్తున్న మట్టా దయానంద్ విజయ్‌కుమార్

సత్తుపల్లి: సేవతోనే జీవితానికి సంతృప్తి లభిస్తుందనే విషయాన్ని గుర్తించి అందరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ సూచించారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి మేడారం విధులకు వెళ్తున్న 150 మంది ఉద్యోగులకు కావాల్సిన వాటర్ బాటిళ్లను శుక్రవారం ఆయన డీఎం యు.రాజ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు విజయశ్రీ, సాహితి, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉడతనేని అప్పారావు, తోట సుజలరాణి, దూదిపాల రాంబాబు, మందపాటి ముత్తారెడ్డి, గాదె చెన్నకేశవరావు, ఎం.డీ.కమల్‌పాషా, నారాయణవరపు శ్రీనివాస్, చల్లగుళ్ల నర్సింహారావు, అలవాల కరుణాకర్, పింగళి సామేలు పాల్గొన్నారు.

వద్దిరాజు ఎంపికపై హర్షం

సత్తుపల్లిరూరల్: రాజ్యసభ సభ్యుడిగా వద్దిరాజు రవిచంద్ర ఎంపిక కావడం పట్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాంగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ వద్దిరాజుకు రాజ్యసభ సీటు కేటాయించడం అభినందనీయమన్నారు. కేసీఆర్‌కు బీసీలపై అపారమైన గౌరవం ఉండడంతోనే వద్దిరాజుకు ఎంపీ సీటు కేటాయించడం జరిగిందన్నారు.



మధిర: రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్షం నాయకులు

బంద్ విజయవంతం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు విధానాలను నిరసిస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన గ్రామీణ బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు బ్యాంక్‌లు, పాఠశాలలు, దుకాణాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పలుచోట్ల భారీ ర్యాలీలు, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్ రింగ్‌సెంటర్‌లో ఆందోళన చేస్తున్న అఖిపక్షం నాయకులు



వైరాలో రాస్తారోకో చేస్తున్న వామపక్ష పార్టీల నాయకులు



కొణిజర్ల: తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు



చింతకాని: నాగులవంచలో..



తల్లాడ: ర్యాలీ చేస్తున్న అఖిలపక్షం నాయకులు



ముదిగొండ: ప్రధాన సెంటర్‌లో..



ఎర్రుపాలెంలో..



ఏన్కూరులో..



మధిర: పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన



బోనకల్..



కారేపల్లి: రాస్తారోకో నిర్వహిస్తున్న వివిధ పార్టీల నాయకులు



పెనుబల్లిలో..



పెనుబల్లి: బంద్‌లో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు



కల్లూరు: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు



వేంసూరు: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక సంఘాలు



వైరా: పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



కొణిజర్ల: ఎంపీడీఓ కార్యాలయాన్ని మూసి వేయిస్తున్న అఖిలపక్షం నాయకులు



చింతకాని: తహసీల్ ఎదుట..

నల్ల బ్యాడ్జీలతో నిరసన



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వైరారూరల్: గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో వైరా మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆయా పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గొల్లెనపాడు, రెబ్బారం, ఖానాపురం, సిరిపురం, కోస్తాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా రూ.299లకే మేడారం ప్రసాదం



క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి, ఉద్యోగులు

సత్తుపల్లి: ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని కేవలం రూ.299లకే భక్తులకు పంపిణీ చేయబడుతుందని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక డిపో కార్యాలయంలో ఈ ప్రసాదం పంపిణీకి సంబంధించిన పేటీఎం క్యూఆర్‌కోడ్ పోస్టర్లను డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్‌పాషాతో కలిసి ఆవిష్కరించారు. మేడారం సమ్మక్క సారలమ్మలను ప్రత్యక్షంగా దర్శించుకోలేని భక్తుల కోసం ఆర్టీసీ ఈ సదుపాయాన్ని కల్పించిందన్నారు. మేడారం గద్దెల వద్ద నుంచి పంపిణీ చేస్తున్న ప్రసాదంలో బంగారం(బెల్లం), పసుపు, కుంకుమ ఉంటాయని తెలిపారు. ఈ నెల 26 నుంచి ముందుగా బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులు రాములు, డీఎస్‌రావు, నందిని, పిచ్చారావు, హుస్సేన్, వీబీఓ కిన్నెర ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం..



సామూహిక కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గుడిపాడు శివాలయం పునఃప్రతిష్ఠ పూజల్లో భాగంగా శుక్రవారం వేద పండితులతో రుద్ర సహిత చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపారాయణం చేశారు. ముందుగా వందలాది మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం చేశారు. అదేవిధంగా దేవతామూర్తుల విగ్రహాలకు బింబశుద్ధి నిర్వహించి వాహనాలపై గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ జైలర్ కొల్లి నాగేశ్వరరావు, చల్లగుండ్ల కృష్ణయ్య, మాధురి మధు, బొంతు మాధవరావు, నాగళ్ల ప్రసాద్, బాబురావు, సూరిబాబు పాల్గొన్నారు.



ముదిగొండ: అయ్యగారిపల్లి దేవాలయంలో యాగం చేస్తున్న పూజారులు

ముదిగొండ: మండలంలోని అయ్యగారిపల్లిలోని శ్రీపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 18న శ్రీఅభయ వరద సుబ్రహ్మణ్యస్వామి 16అడుగుల నూతన విగ్రహ మహాకుంబాబిషేక, ప్రతిష్ఠా మహోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు గోపూజ, బింబశుద్ధి, యాగశాల ప్రవేశము, గణపతి పూజ, ప్రతిష్ఠా సంకల్పం, మూర్తిహోమం, షడ్వచహోమాలు, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. అర్చకులు మునగలేటి రమేష్‌శర్మ, మునగలేటి శంశీశర్మ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

అడవిమల్లెలలో వేంకటేశ్వర కల్యాణం



వేంకటేశ్వర కల్యాణంలో పాల్గొన్న భక్తులు


పెనుబల్లి: మండలంలోని అడవిమల్లెలలో శుక్రవారం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి కల్యాణం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలయ వార్షికోత్సవం..



సిద్దిక్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి

కొణిజర్ల: మండలంలోని సిద్దిక్‌నగర్‌లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ 19వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శీలం రంగారెడ్డి, మణి దంపతుల చేతుల మీదుగా స్వామికి ఆకుపూజ, ప్రత్యేక అభిషేకాలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో వేడుకలకు హాజరై పూజలు నిర్వహించారు.



ఆలయంలో పూజ చేస్తున్న రంగారెడ్డి, మణి దంపతులు

కారేపల్లి ఎస్సై రామారావుకు సన్మానం



ఎస్సై రామారావును సన్మానిస్తున్న గ్రామస్తులు

కారేపల్లి: మండలంలో విధులు నిర్వహించిన ఎస్సై పుష్పాల రామారావును శుక్రవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనను సన్మానించి సేవలను కొనియాడారు. ఎస్సైను సన్మానించిన వారిలో సింగరేణి–2 ఎంపీటీసీ వసంత, వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉమాశంకర్, మండల కోఆప్షన్‌మెంబర్ హనీఫ్, రాములు, గౌసుద్దీన్, రవీందర్, ఖలీలుల్లాఖాన్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కుమార్, రాంకిషోర్, రామకృష్ణ, రామారావు, సొసైటీ డైరెక్టర్ రోశయ్య, జుంకీలాల్, కోటి, ఆదివాసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఎస్సీ కాలనీలోని కాంపెల్లి రాములు కుటుంబానికి కొణతలపల్లి వేణు, రజనిల ఆర్థిక సాయంతో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నిరుపేదలకు అండగా లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేంద్ర రావు, చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్, పెనుగొండ రిషి వర్ష, జవ్వాజి నాగరాజు, తాతా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి పూజలు

సత్తుపల్లిటౌన్/తల్లాడ/ముదిగొండ: రథ సప్తమి పర్వదినాన్ని శుక్రవారం సత్తుపల్లి, తల్లాడ మండలాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ల ముందు రథాలతో రంగవల్లులను తీర్చిదిద్దారు. సత్తుపల్లిలోని గీతా మందిరంలో విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించగా.. ముదిగొండలోని అమ్మపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో, తల్లాడలోని హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయం, రామలింగేశ్వర స్వామి, కృష్ణ మందిరం, కుర్నవల్లి వేంకటాచపతి, అయ్యప్ప స్వామి, నారాయణపురం కోదండ రామాలయం, అంజనాపురం ఆంజనేయ స్వామి దేవాలయాల్లో రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. స్వామిని ఏడు వాహనాల పల్లకిలో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుంటూరు వెంకటరమణాచార్యులు, గుంటూరు పద్మనాభాచార్యులు, గుంటూరు పవనాచార్యులు, గుంటూరు సేతుపవన్‌ఆచార్యులు, ఏపూరి పురుషోత్తం, గుడివాడ వెంకటేశ్వరరావు, తిరునగరి వెంకటనర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: గీతా మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు



ముదిగొండ: అమ్మపేట వెలగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

ప్రణాళికతో చదివితే విజయం మీదే..



నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు కె.వి.ప్రదీప్‌తో కళాశాల యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడాలంటే పుస్తక పఠనంతో పాటు టెక్నాలజీతో కూడిన సాఫ్ట్ స్కిల్స్‌ను నేర్చుకుంటే లక్ష్యాలను సాధించవచ్చని ప్రముఖ నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు కె.వి.ప్రదీప్ అన్నారు. సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, డాక్టర్ కేకేఆర్ సీఎస్ఆర్ ఆదిత్య పాఠశాలల్లో శుక్రవారం టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం యాజమాన్యాలు ప్రదీప్ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, కేకేఆర్ పాఠశాల డైరెక్టర్ చలసాని శ్రీవైష్ణవి, ప్రిన్సిపాల్ చైతన్య, ఇంజనీంగ్ డీన్ జాకీర్ హుస్సేన్, కోఆర్డినేటర్ రామచంద్రరావు, మారేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొత్తూరులో సింగరేణి వైద్య శిబిరం

సత్తుపల్లిరూరల్: సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కొత్తూరులో శుక్రవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నర్సింహారావు, శిరీషలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, వైద్య సిబ్బంది చారి, ఈశ్వరమ్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సింగరేణి వైద్యులు